టిబెట్ జానపద గాథ

# విజయుడు

శ్రీ పెన్మత్స హరిశ్చంద్రరాజు

అనగా, అనగా పూర్వం ఒకదేశంలో ఎప్పుడూ సూర్యుడుదయించేవాడు కాదు. అందుచేత అక్కడ ఎండలు లేక చెట్లు బ్రతికేవికావు పచ్చని పొలాలుండేవికావు మరి నదు లుండేవి కావు కన్నుని పూలు పూచేవికావు వీటన్నిటి మూలంగా అక్కడ ప్రజలు చాలినంత తిండిలేక ఆనందం అంటే ఏమిటో తెలియక బ్రతుకుతుండేవారు అక్కడవున్న ప్రజల్లో ఓ ముసలితాత వుండేవాడు ఆయన ప్రజలకు "ఆనందం అంటే ఓబంగారం పక్షి అది ఏదేశం మీదుగా ఎగురుతుందో ఆ దేశంలో నదులు ప్రవహించి, చెట్లు పుష్పించి, చేలు పుష్కలంగా పండి జనులకు సర్వసంతోషం వుంటుందనీ, ఆ పక్షి మాత్రమునకు చాలా దూరంగా వున్న మంచు పర్వతాల్లో వుందని" చెప్పాడు అంటే అప్పటినుంచి ఆ బంగారం పక్షికోసం జనం బయలుదేరి వెళ్ళుటమేగాని ఒక్కరూ తిరిగి వచ్చినవారులేరు యీ సంవత్సరం ఆ బంగారంపక్షిని వెదకి యీ దేశం తెచ్చేటంతు విజయుడనే ఓ యువకునికి వచ్చింది అతను బయలుదేరేప్పుడు పూరిలోని యువకులంతా అతనికి శుభ పానీయాలందించారు. ముసలి ముత్తైదువులు అతని తలపై బాణ్లీగింజలుంచి సుఖంగావెళ్ళి విజయంగా రాజాలని దీవించారు కులాచారంప్రకారం

అలా బయలుదేరిన విజయుడు రాత్రిపగలు నడిచినడిచి ఓమంచుతో కప్పబడ్డ పెద్ద పర్వతంవద్దకు చేరాడు ఆ పర్వతంవద్ద కాసేపు విశ్రాంతి తీసుకుందామనుకోటప్పటికి, ఓపెద్దరాక్షసుడు "ఎవడవురా నీవు ధైర్యంగా ఇక్కడకొచ్చావు" అంటూ పెద్దగా అరుస్తూ కన్పించాడు

"నాపేరు విజయుడు ఆనందాల నిచ్చే బంగారుపక్షికోసం వచ్చా" నన్నాడు దానికి ఆ రాక్షసుడు వికృతంగా నవ్వుతూ "చిటికెడు బ్రేలంత లేవు ఇక్కడికి రావటమా!"అని "నీకు నిజంగా పక్షిమీద అంటే మీ వూళ్ళో వున్న పేదరాశిపెద్దమ్మను చూపిరా, తీసుకోకే నిన్ను చంపుతా"నన్నాడు

"నేను మా అమ్మను గాఢంగా ప్రేమిస్తాను అలాగే అందరు వాళ్ళ అమ్మలను ప్రేమిస్తారు నేను ఇతరుల అమ్మను ఉంచితే" నన్నాడు విజయుడు. దాంతో ఆ రాక్షసుడికి కోపంవచ్చి "నీవు మరీ పనికిమాలినవాడివిలా వున్నావు నీ ప్రాణం నా చేతులో తీయనులే" అని మన విజయుడు ప్రయాణం చేస్తున్న మంచి దారిని కాస్తా సూదులాంటి రాళ్ళ త్రోవగా మార్చివేసి మాయమైనాడు

విజయుడు అలాగే ఆదారిగుండా ఓ క్రోసెడు దూరం వెళ్ళేసరికి అకాశాన్నుంచి యుడి పాదరక్షలకు కోసివేసినట్లు అయినా బెదరకుండా ఇంకా ముందుకు పోతూడు కొన్ని రాళ్ళు విజయుడి కాళ్ళను కోసివేసినయి రక్తం కారి బాధపెట్టసాగినయి అయినా విజయుడు లెక్కచేయకుండా చేతులతో ప్రాకుతూనరోపడిక్రోసులు వెళ్ళి ఓ పర్వతంవద్ద చేరాడు.

అక్కడ ఓపచ్చని గడ్డం భూతం ప్రత్యక్షమై "నిజంగా నీవు బంగారం పక్షికోసం వెళ్తున్నట్లయితే మా వూళ్ళో మిత్రమల్లుండర్నీ అడించే ఆరాకలు విషం పెట్టకపోతే నిన్ను ఆకలితో మాడ్చి చంపేస్తా" నన్నాడు విజయుడు భూతంవైపు సూటిగా చూస్తూ నడుము వొంగు లేకుండా నేను కాలికు విషం పెట్టనన్నాడు అందుకు కోపం కట్టలేక ఆ భూతం విజయుడు తనవెంట తెచ్చుకుంటున్న అన్నంసంచీని కాస్తా మాయంచేసి మాయమైపోయాడు అయితే మనవి యుడుమాత్రం ధైర్యం పోకుండా ఇంకా ఎక్కువ పట్టుదలతో ముందుకు నడక సాగించాడు పాపం! నడకేమో బాగావుంది ఆకలేస్తుంది ఆకాలే పొట్టలోనే 10 క్రోసులు వెళ్ళేసరికి పొట్టలోమిటలు తప్ప ఏమీ లేకు అనుకోకుండా అక్కడ ఓలెల్లని గడ్డంతో నల్లని భూతం ప్రత్యక్షమై "ఎవరయ్యా నీవు జంతుగొంతు లేకుండా యింత దూరమొచ్చావని" అరిమింది.

నేను విజయుణ్ణి, బంగారం పక్షికోసం మొచ్చానని జవాబిచ్చాడు విజయుడు,

"నీకు నిజంగా బంగారంపక్షికావాలంటే వెళ్ళి మీవూళ్ళో వున్న అందమైన ఒక అమ్మాయి కళ్ళుపీకి పట్టుకురా లేదా నీ కళ్ళు మాయంచేస్తా" నంది భూతం

విజయుడు కొద్దుక్షణాలాలోచించి "అందమైన అమ్మాయి నేత్రాల కెప్పుడూ హానిచేయకూడదు నేచేయన"న్నాడు భూతం పిచ్చికోపంతో విజయుడి కళ్ళుకాస్తా మాయంచేసింది పాపం! మన విజయుడు పిరికిపడి వెనకకుతగ్గాడా? లేదు పైపెచ్చు మరింత ఉత్సాహంతో చేతులతో తడుముకుంటూ మరో 20 క్రోసులు ప్రయాణంచేసి అసలైన మంచుపర్వతం పైకి చేరుకున్నాడు అక్కడ అతనికి "ఓ పుర్రవాడా నేనే ఆనందాలనిచ్చే ఆనందంగా కాలం గడుపుతున్నారు బంగారం పక్షిని, నీవు నా కోసమే వచ్చావా" అంటూ ఓ కమ్మని స్వరం వినిపించింది వెంటనే విజయుడు "మా దేశం ప్రజలంతా నీ రాక కోసం ఎదురుచూస్తున్నారు ఏళ్ళ తరబడి, మాదేశం వస్తావా ఒకసారి" అని అడిగాడు అంగీకరించి సమాధానంగా బంగారం పక్షి కమ్మని పాటపాడుతూ విజయుడి దేహాన్ని తన రెక్కలతో తాకింది వెంటనే విజయుడిగాయాలు మాని పోయి పోయినకళ్ళు మళ్ళీ వచ్చాయి బంగారం పక్షి విజయుడికి తింటానికి మంచి పళ్ళుఅపిపెట్టి తన పీపుమీద ఎక్కించుకొని మనవిజయుడి దేశంవచ్చింది ప్రజలంతా విజయుణ్ణి వేనోళ్ళ పొగడుతూ చుట్టుచేరారు

బంగారంపక్షి మెల్లగా క్రాయంగా మూడు పాటలు పాడింది మొదటి పాటకు ఆ మేఘాలలోంచి మెరుస్తూ సూర్యుడు కిన్పించాడు కిన్నునిగాలి వీచింది రెండో పాటకు కొండల నిండా రకరకాల చెట్లు, వాటిమీద రంగు రంగుల పక్షులు వింత వింతకూతలతో తిరగడం మొదలుపెట్టాయి మూడో పాటకు నదులు ప్రవహించటం మొదలెట్టాయి పచ్చనిపొలాలు కిన్పించాయి తర్వాత బంగారంపక్షి అక్కడినుంచి తిరిగి తన పర్వతానికి వెళ్ళిపోయింది.

ఆనాటినుంచి ఆ దేశంలో ప్రజలు ఆనందంగా కాలం గడుపుతున్నారు

# సత్యసూనుడు

శ్రీచుక్కా నాగేశ్వరరావు

"స్వామి! పేరున,
సత్యసూనుడ
సదయులై మీశిష్యునిగ నను
సత్వరమ్మున జేసికొని నిజ
తత్త్వమెల్లను దెల్పుడీ"
అంతి గౌతముడనిట్లనె
"శుభమువత్సా!
— వంశమెయ్యది?
బ్రాహ్మణుండవ? తత్వ
మెఱుగను
బ్రాహ్మణులకే గునుగాన"
"ఏకుంబో నాది యెఱుగను
ఇపుడే చను నా జనని గనుగొని
వచ్చి తెల్పెద దేవ!"యనుచును
బాలకుడు తా నేగెన్
ఛరితనైతి తలవాటిటన్ గడు
నాతురతతో వేచియుండిన
జనని పుత్రకు జేర్చికౌగిట
జనిని శిరమును మూర్కొనన్.
అంత గౌతముకును తెల్లి యిట్లను
"నర్భకా! తడవేలయయ్యెను?
సఫలమయ్యెనె నీదుకోరిక!
సత్వరంబుగ దెల్పుమా!"
అనిన జననికి దనయు డిట్లను
"నమ్మకో నిజమార్గ మెఱుగను
నవని సురలకె హక్కుగలదట
అమ్మ మన కులమెయ్యదో?
— మా నాన్న పేరది ఏమిటో!"
అంతనాయమాజ్ఞ పెంపున
నధికముగ గన్నీరు కార్చుచు
హావమా కంఠస్వరంబున
నిట్టులనియెరు తనయుతోన్
"నాయనా! నా జన్మసంబున
దనువు గడవక ననదనై చే
బట్టి పలువురి వలననే నా
పట్టి నిను నేగంటిరా!"
సత్యసూనుడు మరలియచటికి
పరుగునన్ జనుదెంచి మౌనికి
మ్రొక్కి దీవెనలనంది నిలచెను
మోడ్చి కరకమలంబులన్.
అంత గౌతము డతనికిట్లనె
"నర్భకా! నీ వెవరివాడవు?
తండ్రిపేరెయ్యదియో జెప్పుము"
నాగ నిట్లని బాలుడున్
"స్వామి! మామక జననితనదగు
జన్మనవు బేదటిమి కతమున
నెండతనో చేటైటె ననియును
దిక్కుమాలిన దనియునూ
దైవమంతట నన్ను నామెరు
దయ నొసంగె నటంచు బలికెను
తండ్రి ఎనరో? వంశమేదో?
తరమె నాకిక జెప్పగాన్"
అనిన నాశ్రమ బాలురది విని
యాగ్రహంబునబుసగొట్టుచు
"హనుడా! ఇక వెడలిపొ"మ్మని
యెత్తిపెబడి రొక్కటిన్
అంత గౌతము డాతనిన్ దన
హస్తములతో దిగిచి మూర్కొని
హృన్మిసగగ ట్టులః యెను
అశ్రుకితితో నంతటన్
"మర్మముంచక నిజము నంటివి
నిర్మలుండవు సత్యసూనుడా!
నిన్ను మామక శిష్యకోటిలో
నేడే చేర్చితి నర్భకా!"

# పండుగంటె

శ్రీమతి పల్లూరి కమల

పరపీడనతో పేరుకు పోయిన
అహంభావమును నాశం చేస్తూ
లోకం మేలుకుచేసిన కార్యం
యుగాలుగా తరతరాలుగా
తల్చుకుచేస్తాం పండుగ ఏటా
పరులపాట్లకై కులుకుచు నవ్విన
అందమైన ఆ చందమామను
చవితిని చూచిన అపనిందేనని
శాపంపెట్టిన రోజు వినాయక
చవితిపండుగని చేస్తాం ఏటా
కానిరోజులలో నెలవులు తప్పిన
పాండుతనూజుల నేడ్పింపంగా
గోవుల గ్రహణం కౌరవ
వ్యూహం
పటాపంచలుగ నాశంచేసిన
ఆయుధపూజే దసరాపండుగ
లోకకంటకుడు తనయుండైనా
కనికారం ఇసుమంతయులేక
నరకదానవుని పృథ్వీమాత
సత్యభామగా లోకంమెచ్చగ
తెగటార్చినదే నరకచతుర్దశి
దానం ధర్మం తిప్పకచేస్తూ
నేనే గర్వం ఇతరం మిథ్యని
రామాపురానికి ఆనుకొనే గౌతమీ
నది ప్రవహిస్తోంది. పడమరవైపుగా
వింధ్యపర్వతశ్రేణి పంక్తులు, ఆకాశాన్నంటుతున్నట్లు పెట్టని గోడల
వలె అలరారుతున్నాయి రామాపురంలో సుమారు ఏభైగుడిసెలుంటాయి ఆగ్రామ ప్రజలలో ఐకమత్యం ప్రధానలక్షణం వారి వృత్తి వ్యవసాయం అదే వారి జీవనాధారం వారిలో పెద్దాచిన్నా అనే తారతమ్యాలు మచ్చుకి కనిపించవు ఆగుడిసెలధ్య రెండు గుడిసెలుమాత్రం అన్నింటికన్నా కొంచెం పెద్దవి వాటిలో మొదటిగుడిసెలో రామయ్య, రెండవ గుడిసెలో రామయ్య వుంటున్నారు వారు ఆవూరికి పెద్దలు ఆ గూడెంలో ఏశుభకార్యంగాని, అశుభకార్యంగాని, తగవులుగాని వచ్చినా వారు రాజయ్య, రామయ్యల దగ్గరకువచ్చి చెప్పుకొంటారు వారు తదనుగుణంగా విచారణ జరిపి తీర్పులుగాని, సలహాలుగాని యిస్తుంటారు రాజయ్య భార్యపేరు రాజమ్మ రామయ్యభార్యపేరు రంగమ్మ రాజయ్యకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు, రామయ్యకు ముగ్గురు కొడుకులు ఒక కుమార్తెవున్నారు ఆ రెండుకుటుంబాలు యెంతో అన్యోన్యంగా ఎంతో కలుపుగోలుగా ఒకే కుటుంబంగా ఎటువంటి పొరపొచ్చాలు లేకుండా వుండేవి

రామాపురానికి మూడు మైళ్ళలో ఉదయపురం అనేపట్టణం వుంది ఉదయపురంలో రంగనాథం అనే వీడరున్నాడు ఆయనభార్యపేరు సుభద్ర పాపం! ఆదంపతులకు సంతానంలేదు కంతానంకొరకు ఎన్నో నోములు, తీర్థయాత్రలు చేశారు కాని ఫలితంశూన్యం పోనీ దగ్గరసంబంధీకులలో ఎవరి పిల్లవాణ్ణయినా దత్తత చేసుకొందామంటే, ఆటువంటి బారెవరు వారికి లేరు వారికి సుమారు పాతికకరాల చక్కనిపొలం, రెండుమేడలున్నాయి రంగనాథంగారు కోర్టుకు వెళ్ళడానికి ఒక చిన్నకారు వుంది కాని వారికి తరని బాధ సంతానం లేకపోవడమే

ఒకరోజున సుభద్ర కారుచేసుకొని రామాపురం వైపువిహారం బయలుదేరింది కారు సరాసరి గూడెంసుబ్బరాజయ్య, రామయ్య యింటి ముందుకు వచ్చి ఓం ఖాళీస్థలంలో ఆగింది. ఆ ఖాళీస్థలంలో ఆడుకొంటున్న రాజమ్మ రామయ్య పిల్లలందరూ ఒక్కసారిగా గుమిగూడి వింతగా చూడటం మొదలు పెట్టారు సుభద్ర వారికిని, పిల్లలందర్ని చూసింది వాళ్ళిరళ్ళంతా దుమ్ముతో నిండిపోయాయి వాళ్ళను చూడగానే ఆమెలో అనేక మధురమైన భావాలు కల్గాయి ఆ పిల్లల అమాయకపు ముఖాలను చూస్తున్నంతసేపు అనుకోకుండా ఆనుగంట్టలు తెంపుకొని వచ్చింది వాళ్ళలో ఒక పిల్లవాణ్ణి దగ్గరకు తీసుకొని ఎత్తుకో బోయింది వాడుఆమెదగ్గరకురాకుండా దూరంగా వెళ్ళిపోయాడు ఆమె హాండ్ బాగ్ లాంచి ఒకజాతీసివాడికి చూపిస్తూ, దగ్గరకు రమ్మని పిలిచింది వాడు దగ్గరకు రాగానే ఎంతో ప్రేమతో ఎత్తుకొని వాడిని మధ్య పెట్టుకొంది ఇంతలో యింటివసారాలోకి వచ్చిన రామమ్మ, రంగమ్మలు కారుచుట్టూ పిల్లలు మూడం, ఒకస్త్రీ ఒ పిల్లవాణ్ణి ఎత్తుకోవడం చూచి, ఏదో అఘాయిత్యం జరిగిందని కబకబా అక్కడకు వచ్చారు రంగమ్మ, సుభద్ర ఎత్తుకొన్న పిల్లవాణ్ణి తీసుకొంటూ

"ఏదో తప్పు జరిగిందండి పిల్లల్ని జాగ్రత్తగా ఆడుకోండర్రా అనిచెబితే, మీ కారుకు అడ్డంపడ్డాలేమో? క్షమించండి," అంటూ కొడుకు వళ్ళంతా నిమిరింది ఎక్కడైనా దెబ్బలు తగిలాయేమోనని

"వాళ్ళు తప్పేమీలేదు నేనే యిట్లా కారుకు వస్తూ పిల్లలు ముచ్చటగా ఆడుకొంటూంటే చూచి పోదామని వచ్చాను మీ పిల్లలేనా?"

"అవునండి నిలుచోనే మాట్లాడుతున్నారు అట్లా యింట్లోకరండి" అంటూ రంగమ్మ యింటికి తీసుకు వెళ్ళారు రంగమ్మ చిన్నపీట వేసింది దానిపై సుభద్ర కూర్చుంది

బల గర్వంతో పరులనుఎంచని
బలిని నేలకు త్రొక్కినరోజే
మంచిరోజు సంక్రాంతి పండుగ
గడచినరోజులు ఎంతోమంచివి
అబ్బో చెడ్డవి ఇప్పటి రోజులు
వచ్చేరోజులు చూడజాలమని
చెప్పే చెనటులు కళ్ళుచిప్పగా
ఉగాదివచ్చును ఏటా కొత్తగ.
దళితమానవుల వెచ్చటిరక్తం
నేలను నింగిని ఎరగజేస్తూ
కూడూ గుడ్డా అందరికిచ్చే
మానవరాజ్యం ప్రపంచమంతా
వచ్చితీయనని చాటును మేడే!
లోకకంటకుల తెగటార్చుటమే
పండుగమర్మం ప్రజలకుసౌఖ్యం
పిండివంటలూ కొత్తబట్టలూ
ప్రజలందరికీ ఉండినరోజే
పండుగ పండుగ ప్రపంచ
పండుగ!

# దత్తత

శ్రీ ఎస్. చంద్రశేఖర్

"దాహం తీసుకొంటారా?" అడిగింది

"ఆ!" అంగీకరించి సుభద్ర పిల్లవాడ్ని దగ్గరదీస్తూ, ఎంతో ముద్దుగా వాడితో ఆడుకొంటూ, యింటిలో రంగమ్మ చిక్కని మజ్జిగ ఒక గ్లాసునిండా తీసుకొచ్చి యిచ్చింది సుభద్ర మజ్జిగత్రాగి తిరిగి పిల్లలతో తులాసాగా కబుర్లు చెప్పడం మొదలు పెట్టింది రాజమ్మ, రంగమ్మ ఏవేవో కబుర్లు చెబుతున్నారు కొన్ని ప్రశ్నలు వేస్తున్నారు వాటి కన్నింటికీ సుభద్ర సరిగ్గాసమాధానాలు చెప్పింది

ఒక గంట గడిచింతర్వాత "తిరిగి రేపు వస్తానండి! బాబులూ మీరు ఎక్కడికీ పోకండేం?" అంటూ పిల్లవాడ్ని ఎత్తుకొని ముద్దు పెట్టుకొని వాడిచేతికి కురో అణా యిచ్చి, దింపేసి, మిగిలిన వాళ్ళకు కూడా కలోక అణా యిచ్చి వెళ్ళిపోయింది రాజమ్మ రంగమ్మలు సుభద్ర వెళ్ళినవైపే వింతగా చూడటం మొదలు పెట్టారు ఆరాత్రి సరిగిందంతా పూసగ్రుచ్చినట్లు చెప్పారు కాని రాజయ్య, రామయ్య అంతగా పట్టించుకోలేదు అవిధంగా సుమారు సుభద్ర నెలరోజులు వరసగా అక్కడకు వచ్చి, వాళ్ళతో చాలా పరిచయం చేసుకొంది వాళ్ళకు ఎంతో ఆప్తబంధువులా మెలగడం మొదలుపెట్టింది

ఆరోజుఆదివారం రంగనాథంగారిని తీసుకొని, సుభద్ర ఉదయం భోజనం చేసి పదకొండు గంటలకు కారులో గూడెం బయలుదేరింది గూడెం చేరేసరికి పన్నెండు గంటలు కావస్తుంది. మొదట రాజయ్య యింటికి వెళ్లారు అప్పుడే రాజయ్య భోజనం చేసి మూతి తుడుచుకుంటున్నాడు రాజమ్మ సుభద్రను సాదరంగా ఆహ్వానించి పీటవేసి, రాజయ్యకు సుభద్రను పరిచయం చేసింది ఆతరవాత రాజయ్య కూడా, రంగనాథంగార్ని మర్యాద చేసి, ఒక మంచం మీద కూర్చోపెట్టాడు పిల్లలంతా సుభద్రచుట్టూ చేరారు ఆఖరి పిల్లమాత్రం సుభద్ర ఒళ్లో కూర్చుని, ఏవేవో ముద్దుమాటలు కబుర్లు చెబుతోంది కొంతసేపైన తరువాత రంగనాథంగారే మొదలు పెట్టారు

"ఏరుండీ? చల్లకొచ్చి ముంత దాయటంలేదనికి, మేం వచ్చినపని మీకు విపులంగా వివరిస్తాను మీఅభిప్రాయం తెలియ జరచండి నేను స్పష్టంగా చేస్తున్నాను నెలకు ఎట్లా లేదన్నా అయిదారు వందలు వస్తాయి అదికాక పాతికకరాల చక్కని పల్లపు భూమి వుంది. రెండుమేడలమీద నెల 18 సుమారు 250 రూపాయలువస్తాయి కాని మాకు కలిగే విచారమల్లా పిల్లలు లేకపోవడమే మాకులంలో ఎవరి పిల్లలనైనా సాకుకుందామంటే అటువంటివారు మాకుదొరకలేదు ఆతరువాత కొంతకాలం ఆ విషయం గురించి వూరుకున్నాం కాని ఈ శుభ్రమా ఆ విడయిక్కడకు రావడం అలవాటు చేసుకొంది మీ పిల్లలను చూచిన తరువాత ఎందుకో మీ రెండు యిళ్ళల్లో నుంచి యిద్దరి పిల్లలను దత్తత చేసుకోవాలనుకొంటున్నాము మీకు ముగ్గురు ఆడపిల్లలున్నారు కాబట్టి ఒక పిల్లను దత్తకు యివ్వగలరా? ఒకవేళ మాకు మీ పిల్ల వచ్చిన తరువాత, సంతతి కలిగితే మీఅమ్మాయిని చూడనివ్వగాని, ఆమెకు సరియైన ఆదరణ చేయనివ్వగాని మీకు భయముండవచ్చు అందుకోసంప్రస్తుతం మా కున్న ఆస్తిని మూడుభాగాలుగా చేసి ఒకభాగం దత్తతకాబోయే అమెపేర వ్రాసేస్తాం. ఆతరువాత ప్రతి సంవత్సరం మీకు అయిదువందల రూపాయలు, మేము సంతోషంగా, మీ జీవితం వరకు పంపుకొంటాము అది లంచంగామాత్రం భావించవద్దు మీకు ఆనందంగా యిస్తున్నాము మీకు ఎన్నిమార్లు కచ్చి మీ పిల్లను చూచుకొన్నా మాకేమీ అభ్యంతరం ఉండదు అటువంటి ఖర్చులకొరకు మాత్రమే మేము పంపే 500 రూపాయలు ఉపయోగించుకోవచ్చు. ఇది ఉన్న విషయం. మీరు ఏం చేయదలచారో ఒకవారంరోజుల్లో చెప్పండి" అన్నాడు జెబులోనుంచి జేబురుమాలు తీసి మూతి, మొహం తుడుచుకొన్నాడు. రాజమ్మ రంగనాథంగారు చెప్పినదంతా విని రాజయ్యను డొడ్డిలోకి పిలిచి, ఏదేదో చెప్పింది పావుగంట గడిచింతరువాత, ఇద్దరూలోకి వచ్చారు రాజమ్మ మెహంలో కోపం తాండవమాడుతోంది.

"ఏకుమ్మా! అందుకా యిన్ని రోజులూ, మా యింటికివచ్చి, సంగతాచిలా పిల్లలను వళ్ళో వేసుకొన్నావ్ మేం బీదవాళ్ళమేకావచ్చు అయినా మా పిల్లలు మాకేం బరువుకాదుగా? కాబట్టి మేం మా పిల్లలెవర్ని మీకు సాకుకోవడానికి యివ్వము ఇక ముందు మీరు మాయింటికి రానవసరం లేదు" అంటూనిక్కచ్చిగా చెప్పేసింది రంగనాథం, సుభద్రల మొహాలు దిగాలు పడపోయాయి. ఏమీ మాట్లాడటానికి వీలులేకపోయింది వాళ్ళిద్దరు బయటకు వెళ్ళుతూ, "ఎందుకైనా మంచింది మరోసారి ఆలోచించుకోండి తిరిగి వారంరోజుల్లోవస్తాం" అని చెప్పి, రామయ్య యింట్లోకి వెళ్ళారు పిల్లలుకూడా ఆమెతో బయలుదేరారు కాని, రాజమ్మవాళ్ళని కోప్పడి ఆపుచేసింది

రామయ్య యిద్దర్నీ ఆహ్వానించాడు రంగనాథంగారు మొదట రాజయ్యకు చెప్పినట్లే అన్నీ వివరించాడు దానికి రంగమ్మ మెండట్లో కొంత ఆశ్చర్యపడ్డా చివరకు, కొంతసేపు రామయ్యతో ఆలోచించి "సరేనండి మా ఆఖరి వాడిని మీకు యిస్తాముండి, అట్లాగని మాకు వాడిమీద ప్రేమలేదని కాదు కాని మీ యొక్క బాధ మాకు తెలుసు" అంది దాంతో సుభద్ర ఆనందంతో పొంగిపోయింది ఆఖరి వాడైన రమణిని ఎత్తుకొని ముద్దుల వర్షం కురిపించింది. కొంతసేపు అక్కడ వుండి యింటికి బయలుదేరారు

వారంరోజులు గడిచాయి రంగనాథం సుభద్ర ఒక పురోహితుడ్ని, నలుగురైదుగురి స్నేహితుల్ని తీసుకొని రామాపురం బయలుదేరారు ముందుగా రాజమ్మ యింటికి వెళ్ళారు, కాని వారిని చూడగానే మొహం ముడుచుకొంది అయినా సుభద్ర ఆమె అభిప్రాయం అడిగింది రాజమ్మ నిమ్మకర్రగా, పిల్లల్ని పర్మీ యివ్వడానికి తనకు యిష్టంలేదని చెప్పింది దాంతో రంగమ్మ యింటికి వెళ్ళి, అన్న ప్రకారం అందరి సమక్షంలో కాగితాలు వ్రాయించి రామయ్యకిచ్చారు "ఒక వారం రోజుల్లో మంచి ముహూర్తం చూచి దత్తత చేసుకొంటాం మీరు కూడా తప్పకరండి" అనిచెప్పి పిల్లవాణ్ణి తీసుకు వెళ్ళిపోయారు.

అనుకోకుండా కదిహేను సంవత్సరాలు గడిచిపోయాయి. రమణ యిప్పుడు. గొప్ప ధనికుడు చదువు కొన్నవాడు పెద్ద ప్రభుత్వోద్యోగి ఒకరోజున అమలు తండ్రిని చూడటానికి రామాపురం సుభద్రతతో బయలుదేరాడు అప్పటికి రాజమ్మకి, రంగమ్మకి మాటలులేవు రాజమ్మ రంగమ్మని అడ్డుపడుతూ "కొడుకు నమ్ముకొన్న మూర్ఖులు అనుకు గొడ్రాలుగా పుట్టకలిసిన పాపానికి ప్రేమంటే ఏమిటో తెలియదు" అని అనేక విధాలుగా తిట్టింది తన ప్రేమను మాటిమాటి పొగుడుకొంటూ

రమణ రామాపురంలో యింటికి చేరేసరికి, రాజమ్మకొడుకు, రంగడు గుమ్మంలో నిలబడి చూస్తున్నాడు రమణ, రంగడ్ని ఆప్యాయంగా పిలిచాడు కాని వాడిలో ఈర్ష్యద్వేషాలు ప్రవేశించింది. ఆ చుట్టుపాతికసంతోషక్కుంటూ ఇంట్లోకి వెళ్ళిపోయాడు రమణ యింట్లోకివెళ్లి రంగమ్మకి రామయ్యకి నమస్కరించి కొంతసేపుండి వాళ్ళనిబుజ్జగించి పట్టణం వచ్చేయమని బతిమాలాడు కాని వారు జన్మభూమి వదలనని సమాధానం చెప్పారు

ఆరోజు రాత్రి రంగడు తల్లి దండ్రులతో ఎంతో దెబ్బలాడాడు. తనని దత్తత యివ్వకుండా, తాని బాగుపడనివ్వకుండా, శాకసంపేస్తారని, తను యిక ఆయింట్లో ఒక్కక్షణం కూడా ఉండనని యిల్లువదలి పారిపోయాడు. పాపం! రాజయ్య దంపతులు రంగడికొరకు దిగులుతో మంచం పట్టారు. రామయ్య దంపతులు వారికి సపర్యలుచేస్తూ కాలంగడుపుతూ ఎప్పటిలా ఆరోగ్యంగా జీవిస్తున్నారు

(అంగ్లకథ ఆధారంగా)

# మేలబూరి భాగవతాలు

(4వ పేజీ తరువాయి)

అనాంతమై అందరూ వెళ్ళిపోయారు కాని మాంత్రికుడు శిలలాగా బంధనాల్లో తనల్నాని ఒక్కడే కూలబడియున్నాడు ఈ స్థితినిజూచిన మాంత్రికుని భార్య దశరథరామయ్యగారిని వేడుకొనగా ఆయనమంత్రబంధనాన్ని కదలించారు తరువాత మాంత్రికుడు ఇల్లు చేరాడట ఈవిధంగా వారుఎప్పటికప్పుడువచ్చే ఇటువంటి ప్రమాదాలన్నిటిని తట్టుకుంటూ వుండేవారన అనేక కథలున్నాయి

## ప్రతిభావంతుడు దశరథరామయ్యగారు

భాగవతుల దశరథ రామయ్యగారు గొల్లకలాప ప్రదర్శనా నిర్వహణలో అఖండ ప్రఖ్యాతి పొందినవారు బాల్యంలో గొల్లవేషం, యౌవ్వనదశనుండి కొమారదశవరకు స్త్రీవేషం లోనూ, ఆతరువాత భామాకలాపమునూ సూత్రధారిగానుండి గొప్ప ప్రతిష్ట పొందారు

దశరథ రామయ్యగారు ఈ విధంగా కొంతకాలం భామాకలాప ప్రదర్శనంలోవుండి తరువాత భూతివైద్య విద్యను కూడా అభ్యసించారు ఒకసమాజానికి దీర్ఘకాలంపనిచేసి ఆ బృందాన్ని నడుపుతూ దేశ పర్యటనచేస్తూ వుండేవారు తుదకు తమ సకల శాస్త్రపారంగతులైన భాగవతుల లక్ష్మీనారాయణశాస్త్రి గారికి (వీరు కూడా భామ పాత్రధారణలో బహుప్రసిద్ధులు) భాగవతుల రామనాథశాస్త్రిగారికి పనుకాలికులు వీరు తమ ఒట్టులతో దేశ సంచారం చేయుచూ చేకమునందు వారికీర్తి ప్రశంసలు ప్రసరింపజేస్తూ వుండేవారు గొప్ప గొప్ప సంస్థానములకేగి గొప్ప గొప్ప పండితుల సభలయందు ప్రవేశపెట్టి అఖండఖ్యాతి నొందారు ఈసమయంగా వీరు విజయయాత్రచేస్తూ వుండేవారు వీరియొక్క విద్యా ప్రభావములకు ఆబాలగోపాలమూ ఆనందపడుతూ వుండేవారు

(వచ్చే సంచికలో) భాగవతుల రామనాథశాస్త్రిగారి దశరథ రామయ్యగారి దగ్గరకెళ్ళిన సంగతి

# గ్రంథసమీక్ష

## చిలకచెప్పిన రహస్యం

చిలక చెప్పిన రహస్యం జానపద గాథ కథాంతరంలో రచయిత చెప్పినట్లు ఈ జానపద గాథలు "మరిగిన కథ"లా అన్న ప్రశ్నేలేదు అలౌకికమన్ని వేళాల ముసుగును తొలగించి చూస్తే, ఏదో ఒక వాస్తవ సంఘటన, ఈ కథలను అల్లడానికి ప్రేరేపించిన దీపమై వుంటుంది లోకకంటకులను పరిమార్చడానికి జానపదగాథల్లో సాహసకరంతులు ప్రసక్తివస్తుంది అదీగాక నిత్యజీవితంలో మనకు అందుబాటులో లేనివాటిని ఎన్నిటినో మానవుడు ఊహాజగత్తులో రూపకల్పన చేసుకొంటాడు సుందర స్వప్నాలను కంటాడు అందుకనే జానపద గాథలలోని నాయకీనాయకులకు అతిలోక సౌందర్యమూ, అతిలోక ధైర్యశౌర్యాలూ అంటగడతారు. అందుచేతనే ఈ కథలపట్ల ఎక్కువ వ్యామోహం

'చిలక చెప్పిన రహస్యం' కూడ అలాంటి జానపదగాథల్లోనిదే

### చిలక చెప్పిన రహస్యం

రచయిత శ్రీ నండూరి రాకు మోహనరావు, వెల రు 1-75
ప్రతులకు జయా పబ్లికేషన్స్, విజయవాడ - 2

ఉజ్జయినిలోని విక్రమ సేనుడనే రాజుకు సంతులేక, మహాదేవపెండ్లి చేసుకొంటాడు మహాదేవభార్యకు కల్గిన దేవదత్తుడు, చంద్రావతి అనే పిల్లలు మొదటి ఇద్దరురాణుల కుట్ర ఫలితంగా పుట్టినవారే తలిదండ్రులకు దూరమవుతారు రాజుగారి తోటల అధికారి సుజనమిత్రుడు - అతని భార్యా-పిల్లలు వీళ్ళలాగా పెంచుతారు

దేవదత్తుడు తన్నుపెంచిన తలిదండ్రులు చనిపోగా, రాజు కొలువు కూటమిలో చేరి అశ్వదళ నాయకుడౌతాడు సుహృన్మంత్రి కొడుకు జయచంద్రునితో స్నేహం చేస్తాడు జయచంద్రుడు చంద్రావతిని ప్రేమించుతాడు. ఒక నిర్ధుని ద్వారా దేవదత్తునికి సుజనమిత్రదంపతులు తనతలిదండ్రులు కారని తెలుస్తుంది కాని తన జన్మ రహస్యం తెలియదు సింహగిరికోటలోని మాట్లాడే చిలకకుమాత్రం తన జన్మ రహస్యం తెలుసుకని సిద్ధుడంటాడు కాని ఆకోటలో ఒక రాక్షసుడున్నాడు ఆ రాక్షసుని జయచంద్రుడూ తానూ సంహరించుతారు చిలకవల్ల జన్మరహస్యం తెలుసుకొంటాడు దేవదత్తుడు రాక్షసుని చెరలోనున్న కాశ్మీర్ రాకుమారి చిత్రలేఖను దేవదత్తుడు ప్రేమించాడు రాక్షసుని బారినుండి ఆమెను తప్పించి తనతో తీసుకువెళ్ళాడు ఉజ్జయినికి తిరిగివెళ్ళిన దేవదత్తుడు స్వీయచరిత్రను కెల్లడించి, తాను రాకుమారుడనని నిరూపించుకొంటాడు దేవదత్తుడు చిత్రలేఖనూ, జయచంద్రుడు చంద్రావతినీ వెళ్ళాడతారు

శ్రీ నండూరి రామమోహనరావు గారు ప్రసిద్ధ రచయితగా, పత్రికా నిర్వాహకులుగా ఇరవైకి పుగిలిన తులు. కీ॥ శే॥ విశ్వాత్ముల నరసింహమూర్తిగారి పంచతంత్రం (బొమ్మల కథ)కు గేయాలు సమకూర్చి, బాల సాహితీ క్షేత్రంగా కూడ తమ ప్రతిభను చాటారు రామమోహనరావుగారు 'సవ్యసాచి' అనడానికి ఈ జానపద గాథలోని గద్యం తెలియచేస్తుంది చక్కని కథా కథనం, సరళమైన శైలీ, సరసమైనవర్ణనలూ రామమోహనరావు గారి రచనలోని ప్రత్యేకత. అందుచేతనే పిన్నల్నీ, పెద్దల్నీ ఆకర్షించుతుందీ కథ

—తుమ్మల

## విద్యార్థు